క్లుప్తంగా

కాటారం తహసీల్దార్‌గా నాగరాజు



కాటారం: కాటారం తహసీల్దార్‌గా నాగరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన లెక్కల జీవాకర్‌రెడ్డి ఆర్డీఓగా ప్రమోషన్ పొంది ఊట్నూర్‌కు వెళ్లగా ములుగు జిల్లాలో పని చేస్తున్న నాగరాజు కాటారానికి బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగరాజుకు నయాబ్ తహసీల్దార్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఆర్‌ఐ వెంకన్న, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్‌గా వై శ్రీనివాస్



మల్హర్: మల్హర్ మండల తహసీల్దార్ వై శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడి పని చేస్తున్న పీ శ్రీనివాస్‌ను భూపాలపల్లికి బదిలీ చేశారు. నూతన తహసీల్దార్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

టేకుమట్ల తహసీల్దార్‌గా మంజుల



టేకుమట్ల: టేకుమట్ల తహసీల్దార్‌గా మంజుల శుక్రవారం బాధ్యతలు చేపట్టింది. గతంలో ములుగు జిల్లాలో పని చేసి బదిలీపై టేకుమట్లకు రాగా, ఇక్కడ పని చేసిన వై రామారావు ములుగు జిల్లాకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, ఆర్‌ఐ సంతోష్, వీఆర్‌ఏలు ఉన్నారు.

రేగొండ తహసీల్దార్‌గా సత్యనారాయణస్వామి



రేగొండ తహసీల్దర్‌గా సత్యనారాయణస్వామి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మొగుళ్లపల్లి తహసీల్దార్‌గా రాణి



మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి తహసీల్దార్‌గా పి రాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ సమ్మయ్య కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలానికి బదిలీ అయ్యారు. రాణి గతంలో కూడా మొగుళ్లపల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చిట్యాల: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లిలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన చిలువేరు రాజు ఎక్సెల్ వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో మండలంలోని కాల్వపెల్లి ఇసుక క్వారీ నుంచి ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ ఎక్సెల్‌ను ఢీ కొట్టగా రాజు తలకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా లారీ డ్రైవర్ పరారైనట్లు తెలిపారు. గాయాలపాలైన రాజును సివిల్ ఆస్పత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు.

గుండెపోటుతో ఆర్‌ఎంపీ మృతి



లింగమూర్తి(ఫైల్)

భూపాలపల్లిరూరల్: గుండెపోటుతో ఆర్‌ఎంపీ వైద్యుడు మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలోని కొత్తపెల్లి (ఎస్‌ఎం) గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు ఆకినేపల్లి లింగమూర్తి(50) ఉదయం 11 గంటలకు గుండెలో నొప్పితో బాధపడుతుండగా హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. కాగా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, భూపాలపల్లి రూరల్ అధ్యక్షుడు ఇచ్చంతల విష్ణు, మజ్దూర్ మోర్చా జిల్లా కన్వీనర్ వేణు మృతదేహం వద్ద నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించారు.

ముర్రుపాలతో రోగనిరోధక శక్తి



టేకుమట్ల: కిషోరామృతం అందజేస్తున్న సూపర్‌వైజర్ సరోజన

భూపాలపల్లి రూరల్: పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందని భూపాలపల్లి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ సూచించారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ అంగన్‌వాడీ 1,2 కేంద్రాలతో పాటు, రాంనగర్‌లోని 16 వార్డులో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బండారి పుష్పలత, పద్మ, కౌన్సిలర్ ముంజాల రవీందర్, ఆశ వర్కర్ రజిత పాల్గొన్నారు.

టేకుమట్ల: తల్లి పాలతోనే బిడ్డలకు ఆరోగ్యం అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరోజన అన్నారు. శుక్రవారం మండలంలోని రామకిష్టాపూర్(వి)లో తల్లి పాల వారోత్సవాలను అంగన్‌వాటీ టీచర్ ఈర్ల పూర్ణిమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారస్వామి అధ్యక్షతన తల్లిపాల విశిష్టతపై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిస్తే పిల్లలకు రోగ నిరోధక శక్తి వృద్ధి కావడంతో పాటు, తల్లీబిడ్డల మధ్య బంధం పెరుగుతుందన్నారు. అనంతరం కిశోర బాలికలకు కిశోర అమృతాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకునూరి తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు పూర్ణిమ, రజిత, హేమలత, ఆయాలు రజిని, సారమ్మ ఉన్నారు. అలాగే మండలంలోని సోమనపెల్లిలో అంగన్‌వాడీ టీచర్ తిరుమల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలిశాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు ప్రియాంక, కృష్ణారెడ్డి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో..

రేగొండ మండలంలోని రేపాకలో అంగన్‌వాడీ టీచర్ సుమలత, రమాదేవి, శంకరమ్మల ఆధ్వర్యంలో కిశోర బాలికలకు కిశోరామృతాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొనగంటి తిరుపతి, ఎంపీటీసీ వెంగల సుజాత, విశ్రాంత ఉపాధ్యాయులు పగడాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు



భూపాలపల్లి రూరల్: కౌన్సిలర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో..



హనుమాన్‌నగర్‌లో ర్యాలీలో పాల్గొన్న కౌన్సిలర్ ముంజాల రవీందర్

మల్హర్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని కొంపేట సర్పంచ్ శనిగారపు రమేష్, ఎంపీటీసీ ఎనుగు నాగరాణి అన్నారు. తల్లి పాల వారోత్సావాల్లో భాగంగా మండలంలోని కొండపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కేశారంపల్లి-1 సెంటర్‌లో తల్లిపాల ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహన కల్పించారు నిర్వహించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు(ముర్రుపాలు) మొదటి టీకాగా పనిచేస్తుందన్నారు. అలాగే 14 నుంచి 18 సంవత్సరాల కిషోర బాలికలకు మూడున్నర కేజీల కిషోర అమృతం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళ్యాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని జూకల్‌లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీ, వైద్యాధికారి రాకేష్, ప్రధానోపాధ్యాలు రాధిక, ఉపాధ్యాయులు సునీత, వాసవీ, అంగన్‌వాడీ టీచర్లు కరుణాదేవి, అరుణ, విజయలక్ష్మీ, రజిత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్ వైజర్ నాగరాణి అన్నారు. తల్లిపాల వారోత్సావాల్లో భాగంగా మండలంలోని ఎడపల్లి గ్రామంలో తల్లి పాల ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహన కల్పించారు.



సోమనపల్లిలో...



రేగొండ మండలం రేపాకలో..



చిట్యాలలో..

నిత్యావసర సరుకుల పంపిణీ



బియ్యం బట్టలను అందిస్తున్న వెంకి తదితరులు



సరుకులను అందిస్తున్న టీచర్లు

చిట్యాల: మండలంలోని చైన్‌పాక గ్రామంలో మోరంచ వాగు ఉధృతికి నష్టపోయిన బాధితులకు జబర్దస్త్ వెంకి, గతంలో పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు సదయ్యతో పాటు, పూర్వ విద్యార్థులు రూ.35వేల విలువ చేసే బట్టలు, బియ్యాన్ని శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. వారి వెంట గ్రామస్తులు ఉన్నారు.

మండలంలోని వెంకటేశ్వర్లపల్లి అంగన్‌వాడీ టీచర్ లావణ్య ఇళ్లు ఇటీవల కురిసిన వర్షాలకు వరదలో పూర్తిగా మునిగిపోయింది. దీంతో ఆమె కుటుంబానికి చిట్యాల సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు శుక్రవారం అండగా నిలిచారు. ఈ సందర్భంగా బియ్యంతో పాటు, నెలకు సరిపడా వంట సామగ్రి, నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, రమణమ్మ, త్రివేణి, పుష్ప, భాగ్యలక్ష్మీతో పాటు తదితరులు ఉన్నారు.

సభను విజయవంతం చేయాలి

భూపాలపల్లి అర్బన్: సీపీఎస్ రద్దు చేయలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ దిల్షాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని గొల్లబుద్దారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కరపత్రాల ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా దిల్షాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం పిందే గ్రాటిట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ జీఓలను ఉద్యమాల ద్వారానే సాధించుకున్నట్లు తెలిపారు. మిగిలిన సర్వీస్ పెన్షన్ కూడా సాధించుకోవడానికి సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ వేలాదిగా భారీగా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, కృష్ణారావు, రాణి, సుమతి, జ్యోతి, తిరుపతి, రాములు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

అప్రమత్తత అవసరం



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

కాటారం: రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మంథని ఆర్డీఓ హన్మంతు సూచించారు. కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ సిబ్బందితో ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, నయాబ్ తహసీలార్ రామ్మోహన్, సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రల తనిఖీ

మహదేవపూర్: ఉమ్మడి మండలలైన మహదేవపూర్, పలిమెల మండలలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం మంథని ఆర్డీఓ హనుమనాయక్ తనిఖీ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమవేశం నిర్వహించారు. డీఏఓ రవీందర్, పలిమెల తహసీల్దార్ స్రవంతి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

కాటారం: ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు. కాటారం మండలం మద్దులపల్లిలో గిరివికాస్ పథకం ద్వారా బోర్లు వేసుకున్న లబ్ధిదారులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కోతులు, అడవి పందుల భారి నుంచి తప్పించుకోవడానికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్ ఎంతో ప్రయోజనకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఏపీఓ వెంకన్న, ఇన్‌చార్జ్ సర్పంచ్ గుండపు రమేశ్, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న కారోబార్ల సంఘం సభ్యులు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని పెద్దంపల్లి కారోబార్ ఎరబాటి రాజు ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం రేగొండ మండల కారోబార్ల సంఘం సభ్యులు పరామర్శించి రూ.8వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్, కొత్తకొండ తిరుపతి, రాయపల్లి సదానంధం యుగేందర్‌రెడ్డి, వీరారావు, రఘుపతి, భిక్షపతి, రమేష్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై సుధాకర్

టేకుమట్ల: మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండలంలోని మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు చోట్ల ఎస్సై గట్ల సుధాకర్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానితులను విచారించి వదిలిపెట్టారు. ఆయన వెంట హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ రంజిత, టీఎస్‌ఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారు.

చేయూత



మిత్రుడి కుమారుడిని పాఠశాలలో చేర్పిస్తున్న స్నేహితులు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తోటి మిత్రుడు రమేష్ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను పడుతున్నాడు. దీంతో శుక్రవారం తోటి మిత్రులు రమేష్ కుమారుడిని మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో చేర్పించి, బట్టలతో పాటు, స్టడీ మెటీరియల్‌ను అందించి, పాఠశాల ఫీజును సైతం చెల్లించారు. అలాగే తోటి మిత్రుడు ముష్కె మధూకర్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలో బియ్యాన్ని అందించారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

మొగుళ్లపల్లి: మండల కేంద్రం శివారులో పంట పొలాల్లో శుక్రవారం గుర్తు తెలియని మహిళా మృతదేహం లభించినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఇటీవల వచ్చిన వరదలకు సుమారు 50 సంవత్సరాలపై వయస్సు గల గుర్తు తెలియని మహిళ మృత దేహం కొట్టుకువచ్చి పంటపొలాల్లో చిక్కుకొంది. గమనించిన స్థానిక రైతులు ఎస్సైకి సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పరిసర గ్రామాలకు సమాచారం అందిచగా ఎవరు స్పందిచలేదు. కాగా పూడ్చిపెట్టిన శవం వరదలకు కొట్టుకు వచ్చి ఉంటుందని భావించి స్థానిక పంచాయతీ కార్యదర్శి నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పంచనామ నిర్వహించి స్థానికుల సహకారంతో అంత్యక్రియలు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సెకండ్ ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్ట్



మల్హర్: అరెస్టయిన సెకండ్ ఏఎన్‌ఎంలు



మొగుళ్లపల్లిలో..

మల్హర్: అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మండలంలోని తాడిచర్ల ఆస్పత్రిలో విధులు నిర్వస్తున్న సెంకడ్ ఏఎన్‌ఎంలను కొయ్యూరు పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్‌ఎంలు మాట్లాడుతూ.. తమను ప్రభుత్వం రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను మంత్రి హరీష్‌రావు, ఎంఎల్‌సీ కవిత, పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

మొగుళ్లపల్లి: అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో పోలీసులు సెకండ్ ఏఎన్‌ఎంలను శుక్రవారం తెల్లవారు జామున అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సెంకడ్ ఏఎన్‌ఎంలు మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ లో పనిచేస్తున్న తమను ఎటువంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని పోరాటం చేస్తుంటే తమ పోరాటాన్ని పట్టించుకోక పోగా జూలై 26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యూలర్ చేసేంతవరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదనిన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రం నుంచి ఛలో హైదారాబాద్‌కు శుక్రవారం వెళ్తున్న రెండవ ఎఎన్ ఎం లను ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. అరెస్టు అయిన వారిలో సరస్వతి, రమా తదితరులు ఉన్నారు.

ఏఎన్‌ఎంల అరెస్ట్ హేయమైన చర్య



మాట్లాడుతున్న సతీష్

భూపాలపల్లి అర్బన్ : సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను పోలీసులు అరెస్టులు చేయడం హేయమైన చర్య అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సెకండ్ ఏఎన్‌ఎంలను ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని పోరాటం చేస్తున్నారని తెలిపారు. శాంతియుతంగా చేస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తుంటే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్ తరలించడం దారుణమైన విషయం అన్నారు.

బొగ్గుల వాగు ప్రాజెక్టు నీటి విడుదల



నీటిని విడుదల చేస్తున్న ఎంపీపీ మల్హల్‌రావు

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో బొగ్గుల వాగు ప్రాజెక్టు నీటిని ఎంపీపీ చింతలపల్లి మల్హల్ రావు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. బొగ్గుల వాగు ప్రాజెక్టు ద్వారా మండలంలోని ఎడ్లపల్లి, రుద్రారం, వల్లెకుంట, కొయ్యూరు, కొండపేట గ్రామాలతో పాటు కాటారం మండలంలోని గంగారం, దేవరాంపల్లి, శంకరంపల్లి తదిత గ్రామల్లోని 5100 ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడితెల సర్వరూప రాజయ్య, సర్పంచ్ స్వరూప బాపు, పీఏసీఎస్ డైరెక్టర్ సంగెం రమేష్, మత్యశాఖ రాష్ట్ర డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, శివసారయ్య, శ్రీను, సత్యనారాయణ, రాములు, వెంకటస్వామి, సదయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే దాడి అనడం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న క్రాంతి

మల్హర్: మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు సమయ పాలన పాటించి, రైతులు, విద్యార్థులు, ప్రజలకు సేవాలందించాలని ప్రశ్నిస్తే దాడి చేసినట్లు అసత్యపు వాఖ్యాలతో పాటు అధికారులకు మండల మీసేవ కేంద్రం నిర్వాహకులు ఫిర్యాదు చేయడం సరికాదని గడ్డం క్రాంతి ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాల్లారంలో మీసేవ నిర్వాహకుడు రైతులు, విద్యార్థులు, ప్రజలకు సంబంధిచిన భూములు, పహణీలు, కులం, ఆదాయం తదితర ఆన్‌లైన్ పత్రాలకు కోసం మీసేవ కేంద్రం వద్దకు వచ్చిన కస్టమర్‌లపై నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రతంపై రూ.10 నుంచి రూ.15 వరకు వసూల్ చేస్తున్నారని ప్రజల ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో మీసేవ సెంటర్ నిర్వాహకుడిని ఇది సరైంది కాదని ప్రశ్నించినట్లు తెలిపారు. దీంతో దాడి చేశాడంటూ తనపై అసత్య ఆరోపణలు, అధికారులకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తహసీల్దార్ స్పందించి మీసేవ కేంద్రాల్లో ఆకస్మీక తనిఖీలు నిర్వహించి, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జాగ్రత్తగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

టేకుమట్ల(రేగొండ): బాల, బాలికలు జాగ్రత్తగా ఉండాలని ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) జిల్లా ఇన్‌చార్జ్, సీఐ పులి వెంకట్ అన్నారు. శుక్రవారం రేగొండ మండలంలోని మడ్త పల్లిలోని ఉన్నత పాఠశాలలో ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలని, ఉంటున్న, తిరుగుతున్న ప్రతీ చోట జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనిత, ఏహెచ్‌టీయూ కానిస్టేబుళ్లు శ్రీనాథ్, ప్రవీన్, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

మొగుళ్లపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె శుక్రవారం 30వ రోజుకు చేరుకుంది. సాష్టంగా నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బైరగోని కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మనెంట్ చేయాలన్నారు. అబ్బు, మ్యాదరి రమేష్, జగన్నాథం, శ్రీరాం కృష్ణయ్య, వెంకటేష్, సుధాకర్, కొమురయ్య, రవి పాల్గొన్నారు.

ప్రజా సంఘాల నాయకుల మద్దతు

మల్హర్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. 30 రోజులుగా పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం మద్దతు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు పీఆర్‌సీలో ఉన్న విధంగా రూ.19500 పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు, వాల్మీక బొయ సంఘం జిల్లా అధ్యక్షుడు మీనుగు నగేష్, ఆదివాసీ సంఘం నాయకుడు కస్తూరీ మహేందర్, కల్వల సమ్మయ్య, బండి నర్సింగం పంచాయతీ కారోబార్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.